# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేదీ : 2 అక్టోబర్, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : రాష్ట్రంలో అంతుచిక్కని విష జ్వరాలు – లక్షలాది మంది రోగులు – హెల్త్ ఎమర్జన్సీ ప్రకటించాలని – మృతులకు నష్టపరిహారం చెల్లించాలి.**

ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో విష జ్వరాలు ప్రబలిపోతున్నాయి. ఆదుకోవాల్సిన వైద్య, ఆరోగ్యశాఖ, ప్రభుత్వం తగినంత చొరవ చూపకపోవటం వల్ల మృతుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. రాష్ట్రం యావత్తు విష జ్వరాలతో బాధపడుతున్నట్టుగా అధికారులే ధృవీకరించారు.

చిత్తూరు జిల్లాలోని వరదయ్య పాళ్యం మండలం చిన్న పాండూరు పిహెచ్‌సి పరిధిలో వారం రోజుల వ్యవధిలో అంతు చిక్కని జ్వరాలతో పిన్నవయస్కులు 8 మంది మంరణించారు. కెవిబి పురం మండలంలోని దిగువ పుత్తూరు, పెరిందేశం, ఓళూరు, కళత్తూరు దళితవాడ, పాతపాళెం, కొత్తూరు, రాయపేడు తదితర గ్రామాల్లో ప్రతి ఇంట్లో ఇద్దరు, ముగ్గురు చొప్పున విష జ్వరాలతో బాధపడుతున్నారు.

తిరుపతి ఎం.ఆర్.పల్లికి చెందిన మహీధర్ (6) డెంగీ లక్షణాలతో ఆదివారం మృతి చెందాడు. 221 మంది డెంగీ జ్వరాలతో, 38 మంది మలేరియా జ్వరాలతో, 30 వేల మందికిపైగా విష జ్వరాలతో చిత్తూరు జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలల ద్వారా చికిత్స పొందుతున్నారు.

వివిధ జిల్లాల్లోని పిహెచ్‌సిలలో పలుచోట్ల మందులు, డాక్టర్ల కొరత ఉంది. రాష్ట్రంలోని పెద్దాసుపత్రులు తిరుపతి రుయా, కర్నూలు జనరల్ ఆసుపత్రి, విశాఖ కెజిహెచ్, గుంటూరు జనరల్ ఆసుపత్రి, ఒంగోలు రిమ్స్‌లతో పాటు వివిధ జిల్లాలలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత తీవ్రంగా ఉన్నది. ఆఖరుకు జ్వరాలను పరీక్షించేందుకు కిట్‌లు కూడా అందుబాటులో లేకపోవటం శోచనీయం. ఇంతటి పరిస్థితి నెలకొని ఉన్నా ప్రభుత్వం చోద్యం చూస్తుండటం నేరంగా భావించాల్సి వస్తున్నది. ఉత్తరాంధ్రలో గిరిజన ప్రాంతాలు మలేరియా జ్వరాలతో పడకేసి ఉన్నది. రాయలసీమ, ప్రకాశం, గుంటూరు జిల్లాలలోని పలు దళిత వాడలు, మురికి వాడలలో జ్వరాలు తీవ్రస్థాయిలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం హెల్త్ ఎమర్జన్సీని ప్రకటించి ప్రత్యేక నిధులు విడుదల చేయాలి. ప్రత్యేక బృందాలను యుద్ధ ప్రాతిపదికన నియమించి ప్రజలను ఆదుకోవాలని, విష జ్వరాలతో మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. విజ్ఞప్తి చేస్తున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి